# ప్రజల మాట ప్రగతి బాట

# మేడ్చల్ నియోజకవర్గం

## నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**జవహర్‌నగర్, అక్టోబర్ 30:** ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జవహర్‌నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం సూచించారు. సోమవారం జవహర్‌నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం ఆధ్వర్యంలో యాప్రాల్ ప్రాంతంలో సీఐఎస్ఎఫ్ జవాన్‌లతో కలిసి జవహర్‌నగర్ పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సీతారాం మాట్లాడుతూ ఎన్నికల ఆదేశాల మేరకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్నామని, ప్రజలంతా ఎన్నికల నియామవాళిని తప్పకుండా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సైలు లక్ష్మణ్, అనిల్‌కుమార్‌యాదవ్, అనిల్‌కుమార్‌రెడ్డి, వేణుమాధవ్, జవహర్‌నగర్ పోలీసులు పాల్గొన్నారు.

## ప్రీ రిపబ్లిక్ డే పరేడ్‌కు అనురాగ్ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఎంపిక

వలంటీర్లను సన్మానించి అభినందిస్తున్న మల్లేశ్ తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 30:** మండల పరిధి వెంకటాపూర్‌లోని అనురాగ్ యూనివర్శిటీకి చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు కుసుం, అఖిల, మనీషా విజయవాడలోని కేఎల్ యూనివర్శిటీలో నవంబర్ 1 నుంచి 10 వరకు జరిగే వెస్ట్ జోన్ ఎన్ఎస్ఎస్ ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపు 2023కి ఎంపికయ్యారు. ఎంపికైన వలంటీర్లను అనురాగ్ యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ సెల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ సి మల్లేష్ సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డీన్‌లు విజయ కుమార్, వసుధ భక్షి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌లు నవీన్, కిరణ్ కుమార్, అధ్యాపకులు, వలంటీర్లు పాల్గొన్నారు.

## చెరువులో పడి గుర్తుతెలియని మహిళ మృతి

**మేడ్చల్, అక్టోబర్ 30:** చెరువులో పడి మహిళ మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... గుర్తు తెలియని మహిళ (40) ప్రమాదశాత్తు చెరువులో పడి మృతి చెందింది. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలికి వెళ్లి పోలీసులు గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహాన్ని వెలికి తీశారు. అనంతరం పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

## కీసరగుట్టలో మహన్యాస పూర్వక రుద్రాభిషేకం

**కీసర, అక్టోబర్ 30:** కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామికి గర్భాలయంలో సోమవారం మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. క్యూలైన్లలో నిలబడి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి పంచామృతాలతో అభిషేకం చేశారు.

## నాగారం కురుమ సంఘం అధ్యక్షులుగా యాదగిరి

నాగారం కురుమ సంఘం నూతన కమిటీ సభ్యులు

**మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 30:** నాగారం కురుమ సంఘం అధ్యక్షులుగా జనే.యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని నియమించారు. ఉపాధ్యక్షులుగా పాండు, రవి, ప్రధాన కార్యదర్శి నాగరాజు, సహాయ కార్యదర్శులు వీరస్వామి, ఉమేష్, కోశాధికారి రాములు, సహాయ కోశాధికారి నవీన్, గౌరవ సలహాదారులు భాస్కర్, అంజయ్య, సలహాదారులు మహేశ్వర్, నాగార్జున, ఎన్, నరేష్, కార్యవర్గ సభ్యులు బి.నరేష్, సంపత్, రాజు, నర్సయ్య, కృష్ణ, కొండల్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్‌లో అందుబాటులో టార్పాలిన్లు

**కీసర, అక్టోబర్ 30:** కీసర ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో రైతాంగం కోసం బ్లాక్ టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయని మండల ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. కావాల్సిన రైతులు ఆధార్ కార్డుతో ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

- పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో బీఆర్ఎస్‌లో యువకుల చేరిక
- ఆర్‌జీకేలో మంత్రి రోడ్‌షో
- అశేషంగా తరలివచ్చి జనం

పోచారం మున్సిపాలిటీ రాజీవ్‌గృహకల్పలో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి, హాజరైన అశేష జనవాహిని

బీఆర్ఎస్ యూత్ విభాగం నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్న మంత్రి

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**ఘట్‌కేసర్,అక్టోబర్30:** బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. సోమవారం పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో దాదాపు 150 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం బైక్‌ర్యాలీతో పాటు రాజీవ్ గృహకల్పలో నిర్వహించిన రోడ్‌షోలో మంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసే ఇతర పార్టీల నాయకులు,కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. పారిశ్రామికంగా, ఆర్థికంగా, రవాణాపరంగా ఎంతో అభివృద్ధి సాధించామన్నారు. దేశంలోని బీజేపీ,కాంగ్రెస్‌లు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో లేని అభివృద్ధి తెలంగాణలో జరిగిందని పేర్కొన్నారు. అభివృద్ధిని చూసే ప్రజలు మరోసారి బీఆర్ఎస్‌కు ఓటు వేసి సీఎం కేసీఆర్‌ను మరోసారి సీఎంను చేయాలని నిర్ణయించుకున్నారని మంత్రి వివరించారు.

ఈ కార్యక్రమం చైర్మన్ బి.కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగగా, బీఆర్ఎస్ అధ్యక్షుడు మందాడి సురేందర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ జి.బాలేశ్, ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్, కౌన్సిలర్లు బి.హరిప్రసాద్‌రావు,బి.వెంకటేశ్ గౌడ్,సి. సాయిరెడ్డి,యువజన సంఘాలు,యత్ నాయకులు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఘట్‌కేసర్‌లో గడపగడపకు బీఆర్ఎస్ ప్రచారం

ఘట్‌కేసర్‌లో గడపగడపకు బీఆర్ఎస్ అన్న నినాదంతో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం నిర్వహిస్తున్నారు. చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు మ్యానిఫెస్టో పత్రాలతో ప్రతి ఇంటికి వెళ్లి అందజేస్తున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జంగ య్య యాదవ్,మైనార్టీ అధ్యక్షుడు కుతుబ్,శశిబేగం, హాబీబ్, సలీం,మురళీ గౌడ్,అస్లాం ,జాంగీర్, విజయ్, జావిద్, సందీప్ పాల్గొన్నారు.

పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలోని బొడ్రాయి వద్ద మంత్రి బీఆర్ఎస్‌లో చేరుతున్న యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి మల్లారెడ్డి

ఘట్‌కేసర్ మున్సిపాలిటీ 16వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

జవహర్‌నగర్‌లో ఓ వీధిలో ఉల్లిగడ్డ విక్రయిస్తున్న ఓ వ్యాపారిని ఓటు వేయాలని కోరుతున్న పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, కార్యకర్తలు

మేడ్చల్ కలెక్టరేట్: నాగారం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కళాకారులతో కలిసి పథకాలను ప్రజలకు తెలియజేస్తున్న చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, నేతలు

జవహర్‌నగర్‌లోని 28వ డివిజన్‌లో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్న కార్యకర్తలు



జవహర్‌నగర్‌లోని 14వ డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సంగీతారాజశేఖర్, తెలంగాణ ఉద్యమకారుడు సుధాకర్‌చారి

మేడ్చల్ కలెక్టరేట్: రాంపల్లిలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ, అభివృద్ధి కరపత్రాలను అందజేస్తున్న రైతు సమన్వయ కమిటీ డైరెక్టర్ అంజయ్య గౌడ్, నాయకులు

పీర్జాదిగూడ 2వ డివిజన్‌లో అమ్మవారి ఆలయం వద్ద పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శారద ఈశ్వర్‌రెడ్డి